ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన భర్తే అనుమానిస్తే ఆమె జీవితంలో ఎలా నిలబడింది?

# వసంతంలో శిశిరం

ఎస్.ఎ.ఎస్. కుమారి కథ

వంశీ వాసంతిలకు వివాహమయి పుష్కరం అయిందంటే నమ్మబుద్ధి కాదు. ముచ్చటగా యిద్దరు పిల్లలు.

పెద్దపాప వినీల కాన్వెంటులో ఫిఫ్త్‌క్లాసు చదువుతోంది. వంశోద్ధారకుడు దీపూ సెకండ్‌క్లాసు చదువుతున్నాడు.

ఇద్దరూ జాబ్ చేస్తున్నారు. పెద్ద దిక్కు లేకుండా అందుకే దీపూకి రెండో యేడు వచ్చేవరకు వాసంతి మూడు వంతులు అన్ని లీవులు వాడేసింది. ఓ ఫ్రెండ్ వల్ల తెలుసుకొని బాబును మూడున్నర సం.రాలు వచ్చే వరకు అంగన్ వాడి లాంటి స్కూల్లో చేర్పి చాలా తిప్పలు పడింది.

ఇప్పుడిప్పుడే అలాంటి టైప్ కష్టాలనుండి స్వేచ్ఛ లభించింది.

అత్తమామలు పల్లెటూళ్లో స్వంత యింట్లో వుంటూ వ్యవసాయం చూసుకుంటున్నారు. పెద్ద కొడుకు రాజధానిలో మంచి పోస్టులోనే వున్నాడు. రెండవవాడు వంశీ. పండుగలకు, పబ్బాలకు తప్ప రాకపోకలు అంతగా లేవు.

వంశీ ఎ.జీ. ఆఫీస్‌లో ఎకౌంటెంట్, అందగాడు—బుద్ధిమంతుడని బంధువులు, స్నేహితులు సర్టిఫికెట్ ఇచ్చేసారెప్పుడో.

'మేడ్ ఫర్ ఈచ్ అదర్' నానుడి ఆ దంపతులకు సరిగ్గా సరిపోయింది. హాయిగా — నల్లేరుమీద బండిలా సాగిపోతున్న సంసారంలో చిన్న అపశృతి. అదీ ఈ మధ్యే.

ఆ రాత్రి బెడ్‌రూమ్‌లో వంశీ మాటలు వింటూ మత్తుగా కళ్లు మూసింది వాసంతి.

'ఏమోయ్...! మా ఫ్రెండ్ నవీన్



నిన్న వెలిసాదోయ్...!'' ఉత్సాహంగా అన్నాడు.

'ఊఁ...' అంది బద్ధకంగా వాసంతి.

'అదేమిటోయ్...! అటు తిరిగావు... నిద్రేనా... అప్పుడే...!''

"రేపు స్పెషల్ క్లాసు తీసుకోవాలండి...! మా కొలీగ్ లీవ్ పెడ్తున్నాడు'' అంది కళ్లు తెరవకుండానే అటు తిరిగి.

వంశీకి కోపం వచ్చింది. తనెంతో సెన్సేషన్ కలిగించే న్యూస్ చెప్పాలని సరదా పడితే ఈమెగారికి నిద్ర...!

అలకతో అటు తిరిగాడు.

పూర్.. వాసంతి..! ఆ క్షణం వాసంతి కాస్త ఓపిక చేసుకొని భర్త చెప్పేది వినివుంటే జీవితం ఈనాడిలా వుండేది కాదేమో...!

'నవీన్ కలం పేరుతో వంశీ క్లాస్‌మేట్ ఫ్రెండ్ సూర్యం రచనలు చేసి కథకుడిగా పేరు సంపాదించాడు. సూర్యమే 'నవీన్' అని వంశీలాంటి కొంతమందికి మాత్రమే తెలుసు.

థ్రిల్ కోసం— కొత్తదనం కోసం నిరంతరం అన్వేషిస్తుంటాడు సూర్యం. ఈ మధ్యే ఈ ఊరి కాలేజీకి లైబ్రెరియన్‌గా వచ్చాడు. స్టాఫ్‌లో కొంతమందికి 'నవీన్' రచనలంటే క్రేజ్.

తమ మధ్య తమ అభిమాన రచయిత వున్నాడని స్టాఫ్‌కి, విద్యార్థులకి తెలియదు.

తెలియడానికి కొంతకాలం పడుతుంది కదా!!

ఈ లోపలే అనుకోని సంఘటనలు జరుగుతాయని ఎవరూహించగలరు...?

అసాధారణమైన అందం అనూహ్యమైన పరిణామాలకు దారి తీయడంలో వింతేముంది?

వంశి పెళ్లికి చెల్లెలి పెళ్లి కారణంగా రాలేకపోయాడు సూర్యం. మొదటిసారి వాసంతిని చూసి ఆమె అందానికి ముగ్ధుడయి 'శృంగారనాయిక' అనే కథ వ్రాశాడు.

ఆ కథ చదివిన స్టూడెంట్స్— అభిమానులు కథలోని నాయికను వాసంతిలో వెతుక్కోవడం వాళ్ల తప్పు కాదు.

ఆ కథ వాసంతి చదవలేదు. ఆ కథే కాదు. అసలు కథలు—కవితలు చదివే అభిరుచి లేదు... తీరిక కూడా లేదు.

కొన్ని నిజాలు కల్పనలకంటే విచిత్రంగా నమ్మశక్యంకాకుండా వుంటాయి. 'గడ్డిపోచ' అనుకుంటే అదే పదునైన పిడిబాకుగా మారి గుండె గాయం చేస్తుందని ఎవరూహించగలరు...?

ఆ రోజు ఆదివారం... పిల్లలు దసరా సెలవులకు మామయ్య రాజశేఖర్ వస్తే అమ్మమ్మ దగ్గరకు వెళ్లారు.

అభ్యంగన స్నానం చేసి మోకాళ్ల వరకు పరుచుకొన్న మేఘమాలికల్లాటి వెంట్రుకలను గాలికి వదిలి కళ్లకు కాటుక దిద్దుకొంటుంది.

బాత్‌రూమ్‌లో నుండి బయటకు వచ్చిన వంశి వాసంతి అందాన్ని అద్దంలోనుండి చూస్తూ తన్మయత్వంతో అలాగే నిలబడిపోయాడు.

కొత్త పెళ్ళికూతురిలా, అందంగా—ఆరోగ్యంగా వున్న ఆమె సౌందర్యాన్ని చూస్తూ ఒక్క గెంతులో వ..సూ...! మై.. డార్లింగ్ అంటూ కౌగలించుకున్నాడు.

కనుచివరలతో భర్తను గమనించి మరింత కవ్వించింది వాసంతి. సుఖ సంసారం వల్ల ముఖంలో కాంతి— అనురాగంతో ప్రేమించే భర్త— ముచ్చటయిన పిల్లలు ఆమెలో అందాన్ని ద్విగుణీకృతం చేసాయి. వంటపని— ఇంటిపని— కాలేజీలో పాఠాలు— ఆమె శరీరపు వంపుసొంపులకు మరింత వన్నె చేకూర్చాయి.

ఎందరో విద్యార్థినులకామె ఆరాధ్యదేవత

ఎంత విరాగి అయిన బ్రహ్మచారికాని—సంసారిగాని ఆమెను చూసి 'అబ్బ.. ఎంత అందం! అనుకోక మానరు.

అలవోకగా భర్త కన్నుల్లో తన ప్రతిబింబం చూసుకుంటూ అల్లరిగా నవ్వింది వాసంతి.

సుడిగాలిలా మట్టేస్తున్న భర్తను మురిపెంగా విసుక్కుంది వాసంతి.

అ...బ్బ...! వదలండి...!'' అంది గోముగా.

''వదలనిచ్చేలావున్నావా...?'' అతని పెదవులామె పెదవులను వొత్తాయి గాఢంగా.

కందిన అధరాన్ని—రాగరంజితాలయిన బుగ్గలను చూసి మత్తెక్కిపోయాడు వంశీ. బుగ్గల్లో గులాబీలను యేరుకొంటూ మెడక్రిందుగా ముద్దుపెట్టాడు. మీనాల్లాంటి కళ్లు నవ్వుతున్నాయి...! కొంటెగా...

ఎద అందాలుత్తుంగ శిఖరాల్లా వూర్పులతో వుప్పొంగాయి.

నేనెందుకు? మధ్యలో అంటూ జారిపోయింది పయ్యెద.

పచ్చగా.. మెరిసిపోతున్న ఆ సౌందర్యాన్ని చూస్తూ ''వ..సూ..! నా ప్రాణ...మా..! కసిగా కొరికాడు వంశీ.

రక్తం చిమ్మింది... ఎర్రగా...

భర్తలో అంత ఉద్రేకాన్ని ఈ మధ్య చూడలేదు వాసంతి.


అందుకే కించిత్ ఆశ్చర్యం ఆమె కలువ కనులలో.

ప్రేమగా తలమీద వెంట్రుకల్ని పిచ్చిగా చెరుపుతూ...!

ముఖం దాచుకొంది ఆర్తిగా అతని గుండెల్లో. అదే తన జీవిత లక్ష్యం అన్నట్లు.

భార్య వాలకాన్ని పైకెత్తి తదేక ధ్యానంతో చూసాడు వంశీ...

'అ..బ్బ..! రోజు.. రోజూ అందం పెరిగిపోతుందే... దీ..ని..కి'' చివరి మూడక్షరాలు పరవశంలో వున్న వాసంతికి వినిపించలేదు.



కౌగిలిలో వున్న వాసంతి విసురుగా బెడ్‌మీద వెల్లకిలా పడింది. ఆమె శరీరం ఉద్వేగపూరితమైన అనుభవానికి యెదురు చూస్తూ కళ్లు మూసుకుంది.

బ్లవుజ్ హుక్స్ విప్పాడు ఆత్రంగా... బ్రా... లేదు... మేరు శిఖర సన్నిభమైన గుండె అందాలు చూసి విందు చేసుకోలేదత డు... ఆ యౌవ్వన గిరులాతనిని సవాలు చేసాయి... కవ్వించాయి... అంతే..! అతని లో రాక్షసుడు నిద్ర లేచాడు... మీద పడ్డాడు ఆబోతులా ఉలికిపడి కళ్లు విప్పిందా మె కంగారుగా...

మనోన్మత్త గజంలా... ఆ స్వర్ణకలశాలను రెండు చేతులలో పట్టుకొని గట్టిగా కొరికా డు.

'అ...మ్మా..!'' అన్న ఆమె కేక బయట కు రాలేదు. ఈ రాక్షస రతికి సిద్ధంగా లేదామె సుకుమార శరీరం.

ఆమె కేక బయటకు రాకుండా నోట్లో నాలుక పెట్టాడు..

చేతులు భయంకరంగా ఆమె శరీరంలో ఆడుకుంటున్నాయి. ఈ విచిత్ర చర్యకు ఆమె కళ్లనుండి కన్నీరు..! మధురానుభూతి కోసం ఎదురు చూస్తున్న గులాబి బాలను మదభుజంగం కాటేసినట్లు కళ్లల్లో కళ్లుపెట్టి అడిగాడు.

అనూహ్యమైన... ఆ మాట వినగానే భీతహరిణిలా చూసింది బేలగా

''ఎలా... వుందీ... ఇలాగే... చేస్తాడా...! నవీ...న్... నాకంటే సెక్స్ అతనితో బాగుంటుంది క...దూ!'' అంటూ చేతులు పొట్టక్రిందకు చేర్చి గట్టిగా మెలి త్రిప్పాడు.. వాసంతి భయంకరంగా అరిచిం ది.

'ఇంత అందం... నవీన్ కోసమా...! చెప్పవే... చెప్పు...! ఎన్నాళ్ల నుండి సాగుతుందీ వ్యవహారం...!'' అన్నాడు రెం డు చెంపల మీద యెడాపెడా కొడుతూ.

భయంకరమైన విస్ఫోటనం ఆమెలో. అడిగేది ప్రేమమూర్తి వంశీయేనా...? ఎవ రా! 'నవీన్! ఎవరిదో భస్మాసుర హస్తం శిరస్సుపై పెట్టిన ఫీలింగ్.. శరీరం మంచు ముద్దలా మారిపోయింది. అప్పుడు నవ్వాడు పిశాచిలా వికటంగా వంశి. అలాంటి అతిహే సాన్ని యెరుగని వాసంతి అతడు తన వంశీకాదేమోననే భ్రమలో నిజమో... అబ ద్ధమో...! తెలియని స్థితిలో విస్ఫారిత నయనా లతో చూస్తుందతడ్ని దిగ్భ్రమంగా.

వంశి.. వంశి...! ఏమిటిది? గులాబి తోటలో కార్చిచ్చులా హిమశైలంలో బడబాన లంలా.. వెన్నెల కాంతిలో మధ్యాహ్న మార్తాండునిలా కనిపించాడు.

అతని నోరు... యింత వరకు ప్రణయ పాఠాలు మాత్రమే నేర్పిందామెకు.

నేడు పూలకంటే మెత్తని సుకుమారమై న ఆ అందాల శరీరంలోని శృంగార ప్రదేశాల్ని... గాయాల్ని చేసి మోదుగుపూ లలా ఎర్రగా మార్చాయి.

అంతేకాదు పర్వతారోహణకు సర్వసన్న ద్ధుడైన సైనికుడతిపిరికిగా భయపడి పరుగెత్తి నట్లు— శృతిచేసిన వీణ తీగెను తీగెలా లాగి కాల్చేసేలా చూసాడామెను.

వాసంతి అయోమయంగా చూస్తున్నది భర్తవంక.

కల... భయంకరమైన కల... నిజం... కాదు... అని ఆత్మ ఘోషిస్తుంది ఎదురుగా నగ్నంగా... గురిపెట్టిన ఎ.కె. .. స్టైన్‌గన్‌లా జ్వలిస్తున్న వంశీ.. అబద్ధం కాదు.

మదపుటేనుగు కాళ్ళక్రిందబడి నలిగిన పూలమాలలా...!

రాక్షస హస్తం విసిరేస్తే భూమి మీద పడిన వెన్నెల తీగలా.!

శాపవశాత్తు దివి నుండి భువి మీద అవతరించిన అప్సర భామినిలా..! దిగులుగా ... గుబులుగా.. భయంగా... నిస్సహాయంగా పడి వుంది.

అర్ధంకాలేదా అమాయకురాలికి... అగ్ని చిమ్ముతున్న ఈ లావాలాంటి ఉపద్రవం యే వైపు నుండి వచ్చిందో..! తన కర్థం కాలేదు.

ఇంతకూ...! అతడు తన వంశీయేనా...? వంశీలా వున్న మరొకరా...! కాదు.. కాదు యే గ్రహమో..! అతనిలో ప్రవేశించిందా..!! ఠాల్... అంత ట్రాష్... తల విదిలించింది వాసంతి.

సున్నితంగా... అనురాగంగా మాట్లాడే వంశి

అపురూపంగా... ఆనందంగా అల్లుకొనే వంశీ...!

కందిపోతుందని ప్రేమగా చూసుకునే వంశీ..!

పిల్లలకీ— తనకీ దేవుడిచ్చిన వరం వంశీ...!


ఇలా...! అనుమానంగా .. ఉన్మత్తుడిలా మారడం... నిజమా... కలా...! ఆలోచనా తరంగాలలో ఊగులాడుతుంది.

ఆ రోజు మొదలు... వాసంతి జీవిత పర్వంలో నరకం అనే అధ్యాయం ప్రారంభమయింది.

ప్రేమ లేదు.. పోనీ... సెక్స్ సుఖం కూడ లేదు... మొద ముఖం... పెద ముఖం...

ఒకోసారి కావాలని ఆమెని రెచ్చగొట్టి..

## దుబారా



"మా వారు శోభనం నాడే నన్నొదిలేసి సన్యాసుల్లో కలిసిపోయారే!" అంది రమ బాధగా.

నువ్వు ఏం తప్పు చేశావు!

"మొదటి రాత్రి పాలల్లో పంచదార ఎక్కువ వేశాను. ఇంత దుబారా మనిషితో కాపురం చేయలేనని వెళ్ళిపోయారే!"

– పి.సరోజ

(వీరాం)

కవ్వించి... గాఢ పరిష్వంగంలో తృప్తి పొందే క్షణంలో...!

'ఇది... యెన్నో...సారి...! వాడూ...! నీవు... యెక్కడ కలుసుకుంటున్నారు...? ప్లీజ్.. వసూ..! చెప్పు... నేనేం అనుకోనులే ... క్లయిమాక్స్.. బాగా యెవరు చేస్తారు.. వాడా..! నే..నా..!' అంటూనే కొరకడం గిల్లడం— కొట్టడం— యేడ్వడం...!

ఆమె కాళ్ళ ముద్దు పెట్టుకొని 'ఎందుకిలా చేసావు...! వ...సూ..! నేను నీకేం.. ద్రోహం చేసాను...? చెంపలు వగులగొట్టేవాడు. జడను మెలి త్రిప్పి నరాలు చిట్లిపోయేలా గోడకు వేసి కొట్టి తాను జావకారిపోయి సొమ్మసిల్లి పడేవాడు.

ఆశ్చర్యానికి భయానికి అతీతమైన పరిస్థితి వాసంతిది. అతని వింత మనస్తత్వం— విచిత్ర ప్రవర్తన అర్థంగాక తల్లిడిల్లిపోయింది. అనుకోకుండా నీరజ దగ్గర నుండి వచ్చిన లెటరు ఆమె జీవితాన్ని మరో కోణంలోకి త్రిప్పింది.

డియరెస్టు వసూ...!

హలో...! వాసకసజ్జిగా...! నేను గుర్తున్నానా....? ఉంటావులే. బాల్య స్నేహం కదా మనది. నీ మాట వినలేదని అమ్మ మాట కాదన్నావని నీ పెళ్లి అయ్యే వరకు నా మీద అలిగావు కదా...! మిమ్మల్ని మీ మాటల్ని కాదన్న నా అతి సాహసానికి ఫలితమే ఈ జాబు...! అలా... తెల్లబోకే తల్లీ...! క్లుప్తంగా చెబుతానులే... బోరుకొట్టనని ప్రామిస్ చేస్తున్నాను...!

ప్రేమించి విప్లవ్‌ను చేసుకున్నాక ఓ మూడేళ్లు అలకలు—సరదాలు పంతాలు— పట్టింపులతో జీవితాన్ని గడిపేసాం. తర్వాత విప్లవ్‌కి జాబ్ సాటిస్‌ఫేక్షన్ లేదు. విలాసాలు వినోదాలంటే సరదా...! నన్ను ఉద్యోగం చేయవద్దన్నాడు మొదట. నేను ఉద్యోగంలో ప్రవేశించడం తను వాళ్ల ఆఫీస్ బాస్ కూతుర్ని లవ్ ట్రాప్‌లో ఇరికించి నన్నొదిలి వెళ్లిపోవడం ప్రమోషన్ పేరుతో గల్ఫ్ కంట్రీస్‌కి— వెళ్లిపోయాడు.

ఒంటరిగా ఈ లోకంలో చాల కష్టపడ్డను. అందరూ సానుభూతి ప్రకటించేవారే! స్వార్థమా నీకు మరోపేరు స్నేహం అనే ఉచ్చులో బిగించాలని చూసారు. పట్టుకొంది నిప్పు అని తెలిసాక కూడ నివురుకప్పిన నిప్పులా భ్రమింపజేసే ఈ సోకాల్డ్ పురుష పుంగవుల నుండి తప్పించుకొని చాలా దూరం వచ్చేసాను.

చివరికి ఇక్కడ బ్యూటీ పార్లర్ పెట్టి హాయిగా వున్నాను. నా కాళ్లమీద నేను అదే ఐ మీన్ ఆర్థికంగా నిలద్రొక్కుకున్నాను. హౌ ఆర్ యూ బ్యూటీ క్వీన్...! వంశీలాంటి భర్తతో స్వర్గ సుఖాలనుభవిస్తున్నావని ఆనందిస్తూ... ఎప్పుడైనా ఇటు వస్తే ఈ స్నేహితురాలిని కలుసుకోవడం మరిచిపోకేం...! ఎండ మావుల్ని ఒయాసిస్‌లనుకొన్న నీ ప్రియ సఖిని ఈ మధ్య లిల్లీ కనబడి నీ వివరాలు చెప్పింది. నీకేం బంగారు తల్లివి. పిల్లలిద్దరికీ ఆంటీ ఆశీస్సులు చెప్పు— మరి ఉండనా డియ...ర్..

హారిక

ఉత్తరం చదివి గాఢంగా నిట్టూర్చింది వాసంతి.

"అయ్యో...! హారికా..! విప్లవ్‌ని

అంచనా వేసినట్లుగానే జరిగింది.

తన ప్రవర్తనని కరక్ట్‌గా అంచనా వేసావని మురిసిపోనా? ప్రేమమయుడైన వంశి భర్త కాదు యముడే నా మొగుడని విచారించనా...? నీ వదృష్టవంతురాలివి హారికా...! వివాహ వ్యవస్థా వలయంలోని పురుషాహంకార జ్వాలలకి బలియైపోయానే అంటూ మూగగా రోదించింది వాసంతి.

ఇంతకీ వంశి వింత ప్రవర్తనకూ- విచిత్ర మనస్తత్వానికి కారణం అతి చిన్నది. ఆ కారణం కలలోనైనా వాసంతి ఊహించనది. శరీరమంతా గాయాలతో- మనసంతా దిగులుతో యేం చెయ్యాలో- ఎవరితో చెప్పుకోవాలో- పరిష్కారమేమిటో తెలియని అంధకార స్థితిలో వుంది వాసంతి.

ఓ చిన్ని అందమైన అబద్ధం వాళ్ల సుఖ సంసారంలో హాలాహలజ్వాలల్ని రేపింది.

నిండు పాలకుండలో ఓ చుక్క విషబిందువు పడితే...?

ఓ రోజు వంశి, సూర్యంలు యేవో కబుర్లు చెప్పుకుంటూ వస్తున్నారు.

అదే సమయంలో రోడ్డు కటువైపు నుండి ముగ్గురాడవాళ్లు వస్తున్నారు. భుజాన హేండ్‌బేగ్స్‌తో ఉద్యోగినుల్లా వున్నారు. ఆ సెంటర్‌లో వున్న పెద్ద బట్టల షాపు వైపుకి తిరిగారు.

సడన్‌గా ఉత్సాహంతో సూర్యం "అదిగోరా!.. నా స్వప్నసుందరి... ఆరాధ్య దేవత- నా ఊహా ఊర్వశి... నా రచనా సామ్రాజ్యపు పట్టపురాణి" అన్నాడు ఉద్వేగంగా.

వంశి చూశాడటువైపు- ఎదురుగా వస్తున్న ముగ్గురాడవాళ్లు తప్పించి మరెవరూ కనబడలేదు.

ముదురాకు పచ్చ చీరలో హిస్టరీ మేడమ్ లలిత... ప్రక్కనున్న మేడమ్ శార్వాణీ... ఫిజిక్స్ మేడమ్... మధ్యలో...

ఇంతలో సూర్యం కామెంటరీ 'ఆ గులాబి చీర నేవి బ్లూ బోర్డరూ- త్రాచులాటి జడ- ఆ సుందరే' అన్నాడు

## టెలిస్కోపు

ప్రపంచంలోకెల్లా గొప్ప టెలిస్కోపు అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలోని పాలోమార్ పర్వతం మీద 5,700 అడుగుల ఎత్తున నిర్మించబడి వుది. దీని వ్యాసం 200 అంగుళాలు. బరువు 500 టన్నులు. ఇది 20 వేల మైళ్ల దూరాన వెలుగుతున్న కొవ్వొత్తిని కూడా పసిగట్టగలదు.



-డాక్టర్ అల్లా

ఎక్సయిటింగుగా. స్నేహితుడికి తన కలల రాణిని చూపించాను కదా...! అనే సంబరంతో.

అంతే...! వంశి మెదడులో విస్ఫోటనం.. భూకంపం మనసులో. శతసహస్ర వోల్టుల విద్యుత్ షాక్‌కు గురైనట్లు ఫీలింగ్... ఆమె... ఆమె... తన వాసంతి... తన... అర్ధాంగి... యిల్లాలు.

సూర్యం పిచ్చిగా— పచ్చిగా యేదో వాగుతున్నాడు తన్మయంగా.

పాలకుండ భళ్లున బద్దలయిపోతుందనీ..

పూలరాశిలో చిచ్చురేగుతుందనీ...

పండు వెన్నెల్లో— జ్వాలలు రేగుతాయని ... అతనికేం తెలు...సు..!

ఊహా ప్రపంచంలో ఊయలలూగుతూ — కలల ప్రపంచంలో జీవిస్తూ... మలయ సమీరంలో— తుఫాను రేపానని అతనికెలా తెలుస్తుంది...?

విధి ఆడిన చదరంగపు ఆటలో పావులా అమాయకురాలయిన వాసంతి సూర్యం భావుకతకు ఇంత క్రూరంగా బలి అయిపోతుందని యెలా వూహించగలడు..?

కఠిన కరాళదేవత వికృతపు చూపు పడి శాపగ్రస్తగా మారుతుందని వాసంతి కాదు మరే ఆడది కలలో కూడ వూహించని పరిస్థితి.

పిల్లలకు తెలియకుండా కొంత కాలం మేనేజ్ చేయగల్గింది. కాని వంశి పిల్లలెదురుగా వాసంతిని హింసిస్తూ తండ్రిని చూసి నిద్రలో కూడ పలవరించే స్థితికి తెచ్చాడు. ఆమె సహనం ఆమె పాలిట శాపమయింది.

తల్లికి జబ్బుగా వుందని వెళ్లి వచ్చిన వాసంతికి భర్త యింటికే రాలేదని తెలిసి భయపడింది. ఆఫీసుకు వెళ్లి కనుక్కొంటే 'గైరుహాజరు' అన్నారు.

ఎదురు చూసింది యెన్నో రోజులు— రాలేదు— వంశి.. కనీసం యేమయ్యాడో కూడ తెలియలేదు.

బిడ్డల్ని చూసి ధైర్యం తెచ్చుకొంది.

ఇప్పుడు ధైర్యం చేయకపోతే జీవితం చేజారిపోతుందని తెలుసుకుంది. తల్లిని, టెన్త్ చదువుతున్న తమ్ముడ్ని తెచ్చుకొంది.

గుండె రాయి చేసుకుంది.

మగరాయుడిలా కఠినంగా వుండడం నేర్చుకొంది.

ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసింది.

లోకులు—పలుగాకులు మాటలు కోకిల ల కూతలా స్వీకరించింది.

ఆమే ధ్యేయం పిల్లల భవిష్యత్తు—

ఆమె లక్ష్యం తమ్ముడి చదువు.

సాధించింది చివరకు.

పదేళ్ల తరువాత తమ్ముడు శేఖరం బ్యాంక్ ఆఫీసర్ అయ్యాడు.

కూతురు వినీల డిగ్రీ పూర్తి చేసింది.

బి.ఇడి. చేస్తుండగానే శేఖరం మామయ్యతో పెండ్లి అయింది. కొడుకు దీపక్ ఇంజనీరింగు చదువుతున్నాడు.

ఈ మధ్యనే తెలిసింది. ఎవరో చెప్పగా వారణాసిలో వంశి సాధువుగా కనపడ్డాడని. అనుమానంతో ఆడదాన్ని అవమానించడం పురుషుని హక్కు.

బాధ్యతలు—బంధాలు వదిలి నిర్లజ్జగా పారిపోతాడు ఆలోచించకుండా. అవమానాన్ని— అవహేళనల్ని భరిస్తూ, అనురాగాన్ని ఆప్యాయతల్ని పంచుతుంది స్త్రీ. తాను కరుగుతూ వెలుగునిచ్చే కొవ్వొత్తిలాంటిది స్త్రీ.

మాతృప్రేమ బాధ్యతల్ని విస్మరించనీయదు. అంతే కాదు వారి భవిష్యజ్జీవన మార్గదర్శి త్యాగమయి కాగలదు స్త్రీ మాత్రమే.

